రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

మన జీవితంలో విద్యుత్ ప్రధాన భూమిక

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

పుట్టుకకు ముందు నుండి చచ్చిన తర్వాత కూడా విద్యుత్తుదే మన జీవితంలో ప్రధాన భూమిక అని వికారాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం నుండి సభాస్థలి వరకు విద్యుత్ శాఖ సిబ్బంది,విద్యుత్తు వినియోగదారులతో కలిసి పెద్ద మొత్తంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు రామ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్,అసిస్టెంట్ నారాయణ అమిత్,ఎంపిపి చంద్రకళ జడ్పీటిసి సుజాత పిఎసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి,కౌన్సిలర్ అనంత రెడ్డి,వికారాబాద్ ఆర్డిఒ విజయ కుమారి,విద్యుత్తు సూపరింటెండెంట్ ఇంజనీర్ జయరాజులతో కలిసి ఎమ్మెల్యే ఆనంద్ జ్యోతి ప్రజ్వలన గావించి తెలంగాణ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాకముందు విద్యుత్ పరిస్థితి దయనీయంగా ఉండేదని,తెలంగాణ అవతరణ తర్వాత పరిస్థితులను చూస్తే మన రాష్ట్రం వెలుగు జిలుగుల రాష్ట్రంగా మారిందన్నారు.అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కరెంటు కోతలతో ఎంతో ఇబ్బంది పడే వారమని అలాంటి పరిస్థితుల నుండి ప్రస్తుతం విద్యుత్తు లేకుండా ఒక్క క్షణం గడవలేని పరిస్థితికి వచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఒ సుభాషిని,ఎంపిడిఓ సత్తయ్య,వికారాబాద్ ఏడి సత్య నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ధరఖాస్తులను స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారిణి హరిప్రియ

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5, (ప్రభాతవార్త) :

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై 204 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని రెవెనూన అధికారి హరిప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే స్పందించి సమస్యల పరిషస్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు.

సిఎం కెసిఆర్‌ను కలిసిన రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

ప్రభాతవార్త వికారాబాద్

జిల్లా ప్రతినిధి :

హైదరాబాద్ కోకాపేట్‌లో భారత్ భవన్ భూమి పూజ కార్యక్రమానికి హాజరైన సిఎం కెసిఆర్‌ను రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మ ర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రికు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ అన్ని రంగాలలో అగ్రగామి

-దశాబ్ది ఉత్సవాలు విద్యుత్ ప్రగతి సమావేశంలో మంత్రి సబితారెడ్డి

కందుకూరు, జూన్ 5, ప్రభాతవార్త:

సాధించుకున్న తెలంగాణ ప్రగతిలో విద్యుత్ శాఖ పాత్ర ప్రధానమై నదని ముఖ్యమంత్రి కేసిఆర్ సమర్థవంతమైన నాయకత్వానికి తోడు విద్యుత్ శాఖ ఉద్యోగుల శ్రమ వలననే అది సాధ్యమైందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా నాల్గవరోజు విద్యుత్ ప్రగతి అంశంపైన విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజ కవర్గం స్థాయి సమావేశం సోమవారం కందుకూరు మండల కేంద్రం లోని సామ నర్సింహ్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో డిఇఇ రాజారాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై న మంత్రి సబితారెడ్డి అధికారుల ను రైతులను ఉద్దేశించి మాట్లా డారు.... సమైక్య రాష్ట్రంలో కరంటు కష్టాలు చూసిన తెలం గాణ ప్రజలు విద్యుత్ శాఖ ఉద్యోగులు ఈ సమస్యకు పరి ష్కారం ప్రత్యేక తెలంగాణ సాధన ద్వారానే తీరుతుందని గుర్తించారన్నారు. దానికోసం పోరా టం సాగిస్తే అనాటి సమైఖ్య పాలకు లు తెలంగాణ వస్తే తెలంగాణ ప్రాంతం అందకారంలో మునుగుతుందని అన్నారని కరంటు తీగలపైన బట్టలు ఆరేసుకోవలసి వస్తుందని తెలంగాణ ప్రజలు తెలివిలేని వారని ఎద్దేవ చేశారన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కెసిఆర్ సమర్థవంతమైన పాలన కార్య దీక్ష విద్యుత్ శాఖ అదికారులు ఉద్యోగుల శ్రమ వలన తెలంగాణ నిరంతరాయ విద్యుత్ వలన జిగేల్‌మంటుందన్నారు. 2014 కు ముందు ఈ ప్రాంతం ఏ విధంగా ఉండేది తరువాత ఏ విధం గా ఉన్నదో గుర్తించాలన్నారు. రైతులకు, పారి శ్రామిక రంగాలకు నిరంతరాయంగా విద్యు త్ అందిస్తుందన్నారు. 38 వేల కోట్ల పె ట్టు బడులు పెట్టి విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచి నాణ్యమైన విద్యుత్ సరఫ రాకు బాటలకు వేసిందన్నారు. రంగారెడ్డి జిల్లాలో రూ 2500 కోట్లు ఖర్చు చేయ డం జరిగిందన్నారు. వ్యవసాయ రంగాని కి ఉచిత కరంటు సరఫరా చేస్తుందని వ్యవసాయ రంగం పరుగులు పెడుతుందని రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. ఎస్సి, ఎస్‌టిలకు 100 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిసుందని, నాయి బ్రాహ్మణుల సెలూన్‌లకు, చాకలి ఇస్తి దుఖానాలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందన్నా రు. తెలంగాణ లో అమలు జరుగుతున్న విదానాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. నేడు దేశంలోని ప్రపంచంలోని పారిశ్రామిక రంగాలు తెలంగాణ వై పు చూస్తున్నాయన్నారు. తెలం గాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసి ఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పటిష్టమైన నాయకత్వం, నాణ్యమైన విద్యు త్ సరఫరా, మౌళిక సదుపాయాలు నీటివసతి, శాంతి భద్రతలు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయన్నారు. ఈ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమన్నారు. అది ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమైందని పేర్కోన్నారు. ఇదే స్ఫూర్తి తో దేశంలో మనం అగ్రస్థానంలో కొనసాగేలా ప్రతి వ్యక్తి తమ బాధ్యతలను గుర్తించి ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కందుకూరు కేంద్రం మహిళలు ఇంటి స్తలాలు కావాలని కోరగా దశాబ్ది ఉత్సవాలు ముగిసే నాటికి అర్హులై న వారికి ఇంటి పట్టాలు అందిస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్ర మంలో జెడ్పిటిసి బి జంగారెడ్డి, మైస్ఎంపిపి శమంత ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్. మహేశ్వరం ఎంపిపి రఘుమారెడ్డి, ఎంపిటిసి రాజశేఖ ర్‌రెడ్డి,స్తానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విద్యుత్‌శాఖ సిజిఎం అనంద్, ఎస్ఇ లక్ష్మన్, డిఇఇ రాజారాంరెడ్డి, సురేష్, ఎడిఇలు కెవి ఎన్ రెడ్డి, రాజేందర్, ఆర్డిఒ సూరజ్‌కుమార్, తహసీల్దార్ మహేం దర్‌రెడ్డి, ఎం పిడిఒ వెంకట్‌రాములు,ఎఇఇ రమేష్‌గౌడ్, అప్సర్‌బేగ్, ప్రభాకర్‌రెడ్డి, నాగిరెడ్డితో పాటు ఇతర అధికారులు ఉద్యోగులు నాయకులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రగతి అంశంపైన జరిగిన నియోజకవర్గం స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సబితారెడ్డి

రాష్ట్రంలో అత్యంత పటిష్టంగా పోలీస్ వ్యవస్థ : మంత్రి మల్లారెడ్డి

-మేడ్చల్‌లో ఏసిపి కార్యాలయం ప్రారంభం

మేడ్చల్‌లో డిసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 5, ప్రభాతవార్త ః

రాష్ట్రంలో అత్యంత పటిష్టంగా మారిన పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసిపి కార్యాలయా న్ని సోమవారం మంత్రి మల్లారెడ్డి ప్రారంబించా రు. అనంతరం 32 సీసీ కెమరాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే ప్రజలందరూ క్షేమంగా ఉంటారని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన మా ర్పులతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ పటిష్టంగా మారిం దని అన్నారు. నేరాలు అదుపులోకి వచ్చాయని, నేరస్తులను వెనువెంటనే పట్టుకుని రాష్ట్ర పోలీ సులు కేసుదు చేదిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలో పటిష్ట భద్రత, కమాండ్ కంట్రోల్ సిస్టం వంటి ఆధునిక పోలీస్ వ్యవస్థ తెలంగాన రాష్ట్రంలోని ఉందని అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలో 9 నూతన పోలీస్ స్టేషన్ లను ప్రారంభించకోనున్నామని తెలిపారు. అదే విదంగా నేరాల నియంత్రణకు సీఎం కెమరాల ఉపయోగం అత్యంతం కీలకమని అన్నారు. నేర స్తులను పట్టుకోవడానికి ఉపయోగ పడటం ఒక ఎత్తైతే, సీఎం కెమారాల ఏర్పాటుతో దొంగతనా లు చేయడానికి నేరస్తులు భయపడటంతో నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు.ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహరిస్తు నేర రహిత సమాజానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, డిసిపి సందీప్, ఏసిపి వెంకట్‌రెడ్డి, సిఐ రాజశేఖ ర్‌రెడ్డి, ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మేడ్చల్, గుండ్లపోచం పల్లి మున్సిపాలిటిల చైర్మన్‌లు దీపిక నర్సింహా రెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతుబందు అధ్య క్షుడు నందారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, వైస్ ఎంపి పి వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు కౌడె మహేష్, శివకుమార్, కో ఆప్షన్ సభ్యులు గీతా మధూకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, గణేష్, నాయకులు నర్సింహారెడ్డి, మల్లేష్ గౌడ్, నాగరా జు, తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ అనుమతులను రద్దు చేయాలి

-కోళ్లదాన పేరుతో అనుమతి

-కుళ్లిపోయిన జంతువుల కళేబరాలు నూనె తయారీ

-రోగం బారిన పడుతున్న ప్రజలు

-చూసి చూడకుండా వ్యవహరిస్తున్న అధికారులు

వ్యర్థ నీరును ఫారెస్ట్‌లో పారబోస్తున్న దృశ్యం

ధారుర్ జూన్5,ప్రభాతవార్త :

ధారుర్ మండలం దోర్నాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన మరియా ఫీడ్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలని దోర్నాల్,దోర్నాల తండా ప్రజలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.... దోర్నాల గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 113,114లో ఉన్న మరియా ఫీడ్స్ కంపెనీ నుండి వస్తున్న వ్యర్థ నీరును ఏటిఆఫ్ మిషన్ ద్వారా పంపించాలి కాని నీరును ఫారెస్ట్‌లోకి పారవేయడం వల్ల చుట్టుపక్కల గ్రామాల పశువులు ఆ నీరు తాగడంతో మృతి చెందుతున్నాయని అన్నారు.సమీప గ్రామాల్లో సైతం భరించలేని దుర్గందం వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రైతులు సైతం తమ పొలాల్లో పనులు చేసుకోలేని పరిస్థితి ఉంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని మరియా ఫీడ్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలని ప్రజలు, రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- పాల్గొననున్న మంత్రి, ఎమ్మెల్యేలు,కలెక్టర్

-నేడు జిల్లాలో పారిశ్రామిక ప్రగతి కార్యక్రమాలు

-రేపు 7న చెరువుల పండుగకు సన్నాహాలు : కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 5,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా జిల్లాలో ని పారిశ్రామిక ప్రగతి కార్యక్రమాల్లో మంగళవారం జిల్లాకు చెందిన మంత్రి, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పాల్గొననున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మంత్రి, ఎమ్మెల్యేల పర్యటన వివరాలను తెలియజేశారు. రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి శామీర్‌పేట మండలం తుర్కపల్లిలోని విష్ణు ల్యాబ్స్ లిమిటెడ్ జీనోమ్‌వ్యాలీలో పాల్గొంటారని అన్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు టిఎస్ ఐసిఐసిఐల కార్యాలయం మౌళాలిలో పాల్గొంటారని అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద జీడిమెట్లలోని ఇండస్ట్రీయల్ అసోసియేషన్ బిల్డింగ్‌లో పాల్గొంటారని అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు టిఎస్ఐసిఐఐ ఆఫీస్‌లో బాలానగర్‌లో పాల్గొంటారని అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి సిఐఎ చర్లపల్లిలోని ఆడిటోరియంలో జరిగే తెలంగా ణ ఉత్స వాల్లో వారు పాల్గొంటున్నట్లు తెలిపారు. పదేళ్లలో పారిశ్రామిక ప్రగతిని ప్రజలు వివరించటం జరుగుతుందని కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. మొక్కలు నాటటం, పారిశ్రామిక వాడల్లో ప్రదర్శనలు జరుగనున్నట్లు వివరించారు. ఈ నెల 7వ తేదీన బుధవారం రోజున జిల్లా వ్యాప్తంగ చెరువుల పండుగ, సాగునీటి దినోత్సవంను నిర్వహించుకోవటం జరుగు తుందని, జిల్లాలోని చెరువుల వద్ద ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నట్లు, చెరువుల వద్ద పండుగ వాతావరణంలో ఉత్స వాల ను జరుపుకోవాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించా రు.చెరువుకట్టల మీద సహపంక్తి భోజనాలు చేయాలని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగ జిల్లాలోని చెరువులను ముస్తాబు చేయటానికి సిద్దం చేస్తున్నారు.

బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఈఓ రాంరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రాంరెడ్డి

కొడంగల్,జూన్ 5ప్రభాతవార్త

బడి బయటి పిల్లలతో పాటు బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి కల్వకోటి రాంరెడ్డి అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కొడంగల్ పట్టణంలోని వడ్డర్‌గల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లా డారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతు న్నదని,అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్త కాలు,దుస్తులు అందించడం జరగుతుందన్నారు.ఇందుకుగాను తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు.కార్యక్రమంలో జీసీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,ఉపాధ్యాయులు అబ్దుల్‌హక్‌లతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు సరైన న్యాయం చేయాలి

ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బైటాయించిన ఆశవర్కర్లు

కీసర,జూన్5,ప్రభాతవార్తః

ఆశవర్కర్లకు సరైన న్యాయం చేయాలంటూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం రోడ్డుపై బైటాయించారు.ఏండ్ల తరబడి నుండి విధులు నిర్వహిస్తున్న తమ కు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశవర్కర్లకు సరైన గుర్తింపు లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఆశాలకు ప్రభుత్వం పరీక్షలు పెట్టాలనే ఆలోచన వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు పారితోషకం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రోడ్డు ఎక్కారు.ఆశ వర్కర్ల డిమాండ్స్ నెరవేరే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆశ వర్కర్ల యూనియన్ సభ్యురాలు జయప్రద పేర్యొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై పోరాటాలు ఉధృతం

-వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేశ్

-కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్,పాల్గొన్న నాయకులు, కార్మికులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 5, ప్రభాతవార్త

గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై పోరాటా లు ఉధృతం చేస్తామని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘం (బికెఎంయు) ఆధ్వర్యంలో జరిగి న ధర్నా జరిగింది. ఈ సందర్భంగ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాల మల్లేశ్ మాట్లాడుతూ దేశంలో గ్రామీణ ఉపాధి హా మీ చట్టం పరిరక్షణ కోసం పట్టణంలో ఉపాధి పనులు కల్పించాలని, పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. పేదల సమస్యలు పరిష్కరించటానికి ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను ఎత్తివేయాలని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎత్తి వేస్తే కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారన్నారు. పని అమలు అవుతున్న గ్రామాలను నగర పంచా యతీలు, మున్సిపాల్టీలు, కార్పోరేషన్లలలో కలిపి పట్టణం పేరుతో కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం పను లు చూపటం లేదని, పట్టణ పేదలకు ఉపాధి హా మీ పనులు కూలీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణ పేదలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు లేకుండ పోయిందని ఆయన విమర్శించారు. ఉపాధి కూ లీలకు కొలతలతో సంబంధం లేకుండ చట్ట ప్రకా రం చెల్లించాలన్నారు. రోజు వారి కూలీ 600రూ పాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. జాబ్‌కా ర్డుల వారికి నిరుద్యోగ భృతి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బాలమల్లేశ్ డిమాండ్ చేశారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల్లో ఇండ్లు లేని పేదలు నిరు పేదలుకు ఇండ్ల స్థలాలు,డబల్‌బెడ్‌రూమ్స్ అందిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బాలమల్లేశ్ డిమాండ్ చేశారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో డిఆర్ఓ లింగ్యా నాయక్‌ను కలిసి వినతిపత్రాన్ని నాయకులు అంద జేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా బికెఎం యు ప్రధాన కార్యదర్శి టి.శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఆర్.కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.మహాల క్ష్మి, వి.స్వరూప, సహాయ కార్యదర్శి డి.జంగ య్య,నాయకులు దర్శనం యాదగిరి, సల్మాన్‌బే గ్, టి.రాములుగౌడ్, సి.రవి, దావు నాగేశ్,ఇ మ్రాన్, అండాలు, భాగ్య, మల్లికా, పలువురు కార్మికులు,నాయకులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వలస కూలీ హత్య

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:

పాత పగ దృష్టిలో పెట్టుకుని మద్యం మత్తులో దాడికి పాల్పడగా వలస కూలీ ఒకరు హత్యకు గురి అయిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమ వారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ సీఐ అశోక్ రెడ్డి కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రంలోని ముజఫర్ జిల్లాలోని వినారపూర్ తాలుకా రాజే విష్ణుపూర్ గ్రామానికి చెందిన మృతుడు ధీరజ్ మండల్ (27) అదే గ్రామానికి చెందిన నిందితుడు సుశీల్ గోస్వామి (28) స్నేహితులు కాగా వీరితో పాటు మరి కొందరు బ్రతుకుదెరువు కొరకు పోచారం పోలీస్‌స్టే షన్ పరిధిలోని జోడిమెట్లలో అద్దె ఇంటిలో నివాసం ఉంటు ఇటుక బట్టీల్లో పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. జోడిమెట్లలోని సర్వే నెంబరు 667,668 స్థలంలో ఆదివారం రాత్రి మృతుడు ధీరజ్ మండల్‌తో పాటు సుశీల్ గోస్వామి మరో ఇద్దరు మొత్తం నలు గురు వలసకూలీలు మద్యం సేవించారు. అర్ధరాత్రి దాడిన తర్వాత సైతం మద్యం సేవిం చారు. మద్యం మత్తులో సుశీల్ గోస్వామి ధీరజ్ మండల్‌పై ఇటుక రాళ్లతో దాడికి దిగి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ధీరజ్ మండల్ అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసు లు తెలిపారు. బ్రిక్స్ యాజమాని పోచారంకు చెందిన సామల నర్సింహా రెడ్డి ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. నిందితుడు సుశీల్ గోస్వామి తరచుగా మృతుడు ధీరజ్ మండల్‌తో గొడవలకు పాల్ప డేవాడని పాత పగలు మనస్సులో పెట్టుకుని మృతుడిపై మద్యంమత్తులో దాడికి పాల్ప డినట్లు పొలీసులు సూచనప్రాయంగా వెల్లడించారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

బైక్‌ను ఢీ కొట్టిన బొలేరో -వ్యక్తి మృతి

పూడూరు, జూన్ 5, ప్రభాతవార్త :

ఎదురుగా వస్తున్న బైక్‌ను బొలేరో వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం రాకంచెర్ల సమీపంలో హైద్రాబాద్,బీజాపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం ముద్దాయిపేట గ్రామానికి చెందిన ఎరుకల బండెప్ప (35)అనే వ్యక్తి హైద్రాబాద్‌లో మేస్త్రీగా పనిచేస్తున్నాడు.అయితే ఈనెల ఒకటవ తేదీన తన సమీప బంధువుల వివాహం నిమిత్తం హైద్రాబాద్‌నుండి సొంత గ్రామానికి వచ్చాడు.వివాహ కార్యక్రమాలు పూర్తైనందున సోమవారం ఉదయం ముద్దాయిపేట్ నుండి హైద్రాబాద్‌కు బైక్‌పై బయలు దేరగా, మర్గమధ్యలో పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామ సమీపంలోకి రాగానే మన్నెగూడ వైపునుండి పరిగి వైపు అతివేఘంగా వస్తున్న టిఎస్06 యుడి 3644 నెంబరుగల బొలేరో వాహనం ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది.దీంతో బైక్‌పై వెళుతున్న బండెప్ప తలకు,కాళ్లకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు.మృతుడు బండెప్ప భార్య ఎరుకల మంగమ్మ పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ

అలియాబాద్‌లో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసిన గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, పలువురు వార్డుసభ్యులు, నాయకులు, స్థానిక ప్రజల దృశ్యం

శామీర్‌పేట, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణంను పరిరక్షించటానికి రోజు వారీగ తమ జీవితంలో సాధ్యమయ్యే విధంగ కృషి చేస్తామని అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్ యాదవ్, ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కార్యదర్శి, సిబ్బంది నాయకులు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామ బస్టాప్ వద్ద చలివేంద్రం వద్ద పర్యావరణం పరిరక్షించటానికి వారితో పాటు పలువురు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించటానికి ప్రతి ఒక్కరు రోజువారీ జీవితంలో సాధ్యమయ్యే అన్ని మార్పులు చేస్తామని, పర్యావరణ అనుకూల అలవాట్ల ప్రాముఖ్యత గురించి నా కుటుంబం, స్నేహితులు, ఇతరులను నిరంతరం ప్రేరేపించటానికి కూడ నేనే కట్టుబడి ఉంటానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శి, సిబ్బంది,నాయకులు, పలువురు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్‌ను కలిసిన డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి

సిఎం కెసిఆర్‌ను కలిసిన డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి కూడ పాల్గొన్న దృశ్యం

శామీర్‌పేట, జూన్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట రైతుసేవా సహకార సంఘం చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి మర్యాద పూర్వకంగ కలిశారు. సోమవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డితో పాటు వెళ్లి పాల్గొని సిఎం కెసిఆర్‌ను ఆయన కలిశారు. అయితే నగరంలోని కోకాపేట్‌లో భారత్ భవన్ (సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హుమన్ రిసోర్సు డవలప్‌మెంట్) భవనంకు సిఎం కెసిఆర్ శంకుస్థాపన చేశారు. దీనిలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి తో పాటు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి పాల్గొని సిఎం కెసిఆర్‌ను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. రైతాంగంకు సేవలు అందిస్తూ పరిధాన్యం కొనుగోలులో, రైతులకు రుణాలు అందించటానికి, రైతులకు సేవలు అందించటానికి శామీర్‌పేట సొసైటీ చైర్మన్‌గా ఆర్.మధుకర్‌రెడ్డి ముందుకు వెళుతున్నారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొంటున్న ప్రతి కార్యక్రమంలోనూ జిల్లాలోనూ ఆయన రైతాంగంకు సేవలు అందించటానికి ఆర్.మధుకర్‌రెడ్డి కృషి చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి

నాచారం అంజయ్య ఇంటి దగ్గర పెంచిన కానుగ చెట్టును పరిశీలిస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర,జూన్5,ప్రభాతవార్తఃఃః

నమో అమృతపానానికి చక్కటి స్పందన

నందిగామలో ఆటోట్రాలీ ద్వారా అంబలి పోస్తున్న పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది రవికుమార్

నందిగామ జూన్5,ప్రభాతవార్త :

నమో అమృతపానం కార్యక్రమం ద్వార జనం దహార్తి తీరుస్తూ దయామయుడుగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తమదైన శైలిలో ప్రశంసలందుకుంటున్నారు.ప్రధానినన నరేంద్రమోడి ,ఐక్యరాజ్య సమితి ప్రకటించిన చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రాగి అంబలి ద్వారా పొష్టికాహారాన్ని అందిస్తూ ప్రజల దహార్తిని తీరుస్తున్నారు. గ్రీష్మ తాపంతో విలవిలలాడుతున్న జనానికి అంబలి ద్వారా మానసిక ఉపశమనం కల్గిస్తున్నారు.నందిగామ మండల కేంద్రంతో పాటు ఊరూర ప్రత్యేక వాహనం ద్వారా డోర్ డెలివరి చేస్తూ సేవలందిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.మండుతున్న ఎండలకు అంబలి ద్వారా గొంతు తడుపుకొని స్వేద తీర్చుకుంటున్నామని ఎ తల్లి కన్న బిడ్డఓ నీకడుపు సల్లగుండ అని జనం దీవిస్తున్నారు.గొంతు తడుపుదామన్న గుక్కేడు మంచినీళ్లు దొరకని జనానికి అంబలిని పంపిణీ చేస్తూ ఉపశమనాన్ని కల్గిస్తున్న మానవతా మూర్తిగా కొలుస్తున్నారు.

దేవాలయ స్లాబ్ నిర్మాణానికి హామీ

గ్రామస్థులతో చర్చిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి జూన్5,ప్రభాతవార్త :

ఆంజనేయ స్వామి దేవాలయ భజన భక్తబృందం వారి కోరిక మేరకు సోమవారం వెల్జాల్ గ్రామంలోని బిసి కాలనీలో ఆంజనేయస్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.దేవాలయ భజన భక్తులతో చర్చించి భక్తుల కోరిక మేరకు ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంలో భాగంగా స్లాప్ వేయిస్తానని భక్తులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి బిసి కాలనీకి చెందిన ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

హనుమాన్ గుడి నిర్మాణ పనులు ప్రారంభం

మండల పరిధిలోని గౌరిపల్లి గ్రామ పంచాయతీలోని గౌరిపల్లి తండాలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో 1లక్ష 20 వేల రూపాయలతో నిర్మిస్తున్న హనుమాన్ గుడి మండపం నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ ఎక్సుక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ నరేందర్,ఉప సర్పంచ్ ఆంజనేయులు,వార్డు సభ్యులు, గ్రామస్తులు షేక్రు లచ్చిరం గోప్య,కళ్యాణ్ రమేష్,యువకులు ,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్,మల్లేష్ ,శివ యాదయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి జూన్5,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలోని హైస్కూల్ ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యార్థుల పట్ల శ్రద్ధ వహిస్తూ విద్యార్థులు మంచి మార్కులు సాధించే విధంగా సహకారించిన ప్రధానోపాధ్యాయులను గ్రామపంచాయతీలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,ఉప సర్పంచ్ బాల స్వామి,రేణురెడ్డి,మండల కృష్ణయ్య,స్కూల్ చైర్మన్ గుంద్రాతి జంగయ్య, రాజేందర్,నరసింహ,పవన్ వాల్మీకి ,మంద మల్లేష్,పాఠశాల ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

వెదురు వనంలో వరల్డ్ సైకిలింగ్ డే ఉత్సవాలు

తూంకుంటలోని వెదురు వనంలో వరల్డ్ సైకిలింగ్ డే ఉత్సవాలలో పాల్గొన్న విద్యార్థులు,ఫారెస్ట్ సంబంధిత అధికారులు

శామీర్‌పేట, జూన్ 5,ప్రభాతవార్త

వరల్డ్ సైకిలింగ్ డే ఉత్సవాలను పురస్కరించుకుని తూంకుంటలోని వెదురు వనంలో విద్యార్థులకు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది సైకిలింగ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వెదురు వనంలో వరల్డ్ సైకిలింగ్ డే ను పురస్కరించుకుని సైకిలింగ్ వేడుకలను అద్బుతంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60మంది వరకు విద్యార్థులు, ఎఫ్‌డిసి, అటవీ శాఖ వారు పాల్గొన్నారు. ఇకో టూరిజం డైరక్టర్ ఎండి అక్బర్, టిఎస్ ఎఫ్‌డిసి జిఎం రవీందర్‌రెడ్డిలు విచ్చేసి సైకిలింగ్ డే సందర్భంగ నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగ ఎఫ్‌డిసి వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎఫ్‌డిసి డివిఎం శిరీష, ఎఫ్‌ఆర్‌ఓలు ప్లాంటేషన్ మేనేజర్ గంగాధర్, పలువురు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలి

శంకర్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లిలో సోమవారం ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని అన్నారు. పచ్చని చెట్లు గ్రామంలో ఉంటేనే వర్షం కురస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రామ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేడు లక్ష్మారెడ్డిగూడలో రక్తదానం శిబిరం

శంకర్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

శంకర్‌పల్లి మండలంలోని లక్ష్మారెడ్డి గూడ గ్రామపంచాయతీలో మంగళవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు శంకర్‌పల్లి మండల ఎంపిడివో వెంకయ్యను సోమవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానంలో పాల్గొని మరొకరికి ప్రాణదాత కావాలని ఆయన కోరారు.

తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీ నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభం

-పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, డిసిపి సందీప్

శామీర్‌పేట, జూన్ 5,ప్రభాతవార్త

తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీ నూతన పోలీస్‌స్టేషన్‌ను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో ఉన్న జీనోమ్ వ్యాలీ నూతన పోలీస్‌స్టేషన్‌ను మంత్రి విచ్చేసి ప్రారంభించారు. అయితే పోలీస్‌స్టేషన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి రిజిష్టర్‌లో పోలీస్‌స్టేషన్ పేరు రాయటానికి పోలీసులను స్పెల్లింగ్ అడగటం చర్చనీయాంశంగ మారింది. ఈ విషయం అపుడే సొషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మంత్రి మల్లారెడ్డి ఏది మాట్లాడినా వైరల్‌గా మారటం, చర్చనీయాంశంగ మారటం ఇటీవల జిల్లాలో సాధారణంగ మారింది. ఈ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ జోన్ డిసిపి సందీప్, పేట్ బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, జీనమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ సిఐ రాజగోపాల్‌రెడ్డి, శామీర్‌పేట సిఐ ఎం.నిరంజన్‌రెడ్డి, శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండలాల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,తుర్కపల్లి ఉపసర్పంచు యూసుప్‌బాబ, పలువురు నాయకులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అయితే ఈ తుర్కపల్లి పరిధిలో ఉన్న జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పారిశ్రామిక వాడతో పాటు శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు ఉన్న తుర్కపల్లి, కొల్తూర్, లాల్‌గడిమలక్‌పేట్ రెవెన్యూ గ్రామాలు కూడ ఈ నూతన పోలీస్‌స్టేషన్ పరిధిలోనే ఉండనున్నట్లు సంబంధిత అధికారుల నుంచి సమాచారం. మంత్రి, జడ్పీచైర్మన్, డిసిపి, ఎసిపి, ప్రజాప్రతినిధుల పలువురి సమక్షంలో జీనోమ్ వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్‌గా రాజగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ పోలీస్‌స్టేషన్‌లో సిఐతో పాటు ఎస్‌ఐలు, సిబ్బంది ఇక విధులు నిర్వహించనున్నారు.

తుర్కపల్లిలో జీనోమ్ వ్యాలీ నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, డిసిపి సందీప్, ఎసిపి రామలింగరాజు,ఎంపిపి,జడ్పీటిసి,డిసిఎంఎస్‌వైస్‌చైర్మన్,సిఐలు,నాయకులు తదితరులు

..బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన..మంత్రి

మూడుచింతలపల్లి మండల పరిధిలోని జగ్గంగూడ కాలనీ నుంచి కొల్తూర్ గ్రామాల మధ్యగల ఆర్‌అండ్‌బి రోడ్డులో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కావటంతో మంత్రి మల్లారెడ్డి సందర్శించి పరిశీలించారు. సుమారు 2.5కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నందున పనులు నాణ్యతగ ఉండేలా చూడాలని మంత్రి మల్లారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. దీనిలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

-కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి

మొక్కలు నాటుతున్న సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి

కడ్తాల్, జూన్ 05 ప్రభాతవార్త :

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలతో కలిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో మొక్కలు ఆధారమని సర్పంచ్ తెలిపారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇప్పటి వరకు దాదాపు 50 వేల మొక్కలు నాటి సంరక్షిస్తున్నామని అదేవిధంగా తెలంగాణలో ఏ గ్రామ పంచాయతీలో లేని విధంగా, వినూత్నంగా నూతన దంపతులు రెండు మొక్కలు నాటిన తర్వాతనే వారికి వివాహ ధృవీకరణ పత్రం అందజేస్తున్నట్లు ఈ క్రమంలో కార్యక్రమానికి విశేషమైన స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణకు హరితహారం 2023లో భాగంగా పదివేల మొక్కలతో కడ్తాల్ గ్రామ పంచాయతీ నర్సరీ సన్నద్దమైందని, ఈనెల తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాడటం వల్ల విరివిగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, వార్డు సభ్యులు బిక్షపతి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, రాధాకృష్ణరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, లక్ష్మణ్, మల్లేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీసు వ్యవస్థలో మార్పులతో ప్రజలకు మేలు

-నేరాల నియంత్రణకు సహకరించాలి: సీఐ

ఘట్‌కేసర్, జూన్ 5, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీసు వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని ఎస్‌వివిస్ గార్డెన్‌లో జరిగిన సురక్ష దినోత్సవం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మూడో రోజు పోలీసుశాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం నిర్వహించగా ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరై పోలీసు వ్యవస్థ పనితీరుపై మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సీఐ మహేందర్‌రెడ్డి కోరారు. గత 9 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు, పోలీసుశాఖలో వచ్చిన మార్పులు, భద్రతా విధానాలను ఆయన వివరించారు. మహిళ భద్రతకు షీటీం, ఉద్యోగ నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, ఆధునిక సాంకేతికత వినియోగం, ఆధునాతన వాహనాల వినియోగం, కమాండ్‌కంట్రోల్, 100 డయల్‌కాల్, పోలీస్‌స్టేషన్‌లో రిసెప్షన్ సేవలు, ఫిర్యాదుల స్వీకరణ, పోలీసుల స్పందన, అధికారుల, సిబ్బంది పనితీరును తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీసు శాఖకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన ఫ్రెండ్లీ పోలీస్ సేవలను అందించేందుకు కృషి చేసిందన్నారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసు అమరులు కిష్టయ్య, శ్రీనివాస్‌గౌడ్‌లను స్మరించుకోవాల్సిన అవసరముందన్నారు. 24 గంటల పాటు ప్రజల భద్రతకు తమ సమయం కేటాయించి నిరంతరం సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఇవ్వాల్సిన పీఆర్‌సీ, డిఏ, ఇతర అలవెన్సులను ప్రభుత్వం సకాలంలో అందించాలన్నారు. ఈసందర్భంగా పోలీసు అధికారులను మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ రమాదేవిలు శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, ఎస్‌ఐలు అశోక్, నాగార్జునరెడ్డి, ధనంజయ, సుధాకర్‌గౌడ్, ఎఎస్‌ఐ ఇంద్రారెడ్డి, సహకార సంఘం డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ వార్డుసభ్యులు పడిగెం వెంకటేశ్వరరావు, మండల బీఆర్‌ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు బర్ల హరిశంకర్, బర్ల రాధాకృష్ణ, కందకట్ల మాధవరెడ్డి, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, పల్లె విజయ్‌గౌడ్, రొడ్డ యాదగిరి, ఎంఎ.ఖలీల్‌అక్రమ్, ఎండి.సిరాజ్, గోదా సురేశ్‌యాదవ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో జరిగిన సురక్ష దినోత్సవంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, డైరెక్టర్‌లకు ఎమ్మెల్యే సన్మానం

దౌల్తాబాద్‌లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, డైరెక్టర్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

దౌల్తాబాద్, జూన్ 5 (ప్రభాతవార్త)ః

కొడంగల్ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్, డైరెక్టర్‌లను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సోమవారం సన్మానించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాయి రెడ్డి సుజాత మోహన్‌రెడ్డితో పాటు డైరెక్టర్‌లను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు రామకృష్ణారెడ్డి, భానుప్రకాశ్, ఆవుటి కౌస్యల్య, ఎంపీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, కో ఆప్షన్ సబ్బుడు జాకీర్ అలీ, బీఆర్‌ఎస్ నాయకులు ప్రమోద్‌రావు, మల్లేశం, పకీరప్ప, నరోత్తంరెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ధర్నా

దౌల్తాబాద్, జూన్ 5 (ప్రభాతవార్త)ః

వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. రైతులు వరి ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొవచ్చినా లారీల కొరత సాకు చూయిస్తూ కాల యాపన చేయడం సరైంది కాదన్నారు. అదే విధంగా రైతులకు నకిలీ విత్తనాలను అంటగడుతున్న రమణయ్య అనే వ్యక్తిపై ప్రభుత్వం పీడీ యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటామ్ర, వెంకటిరెడ్డి, సత్యపాల్, వీరన్న, కుర్మని దస్తప్ప, వెంకట్రాములు, రెడ్డి శ్రీనివాస్, కోటం రాములు, గోపాల్, భీములు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

యాచారం, జూన్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను గురించి కరపత్రాలతో వివరిస్తూ తల్లిదండ్రులను చైతన్యపరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు దుస్తులు, పుస్తకాలు, పౌష్టికాహారంతో పాటు నోట్ పుస్తకాలు కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కట్టెల వివన్, చెట్టిపల్లి జైసన్, సంగెం వర్షిత్‌లు పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా పింఛన్ పంపిణీ

కొడంగల్,జూన్ 5ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతినెల పంపిణీ చేస్తున్న ఆసరా పింఛన్ పంపిణీ అస్తవ్యస్తంగా మారడంతో లబ్దిదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.ఖైసర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు పింఛన్ పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తుండడంతో గందరగోళంగా మారిందన్నారు.పింఛన్ డబ్బులు తీసుకునేందుకు వచ్చిన లబ్దిదారుల్లో వృద్ద మహిళలు,ముసలివాళ్ళకు విడిగా క్యూలైన్ ఏర్పాటు యాల్సి ఉండగా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో వృద్దులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఉన్నతాధికారులు స్పందించి పింఛన్ డబ్బులు చెల్లించే ముందు మహిళలు,వృద్దులకు విడిగా క్యూలైన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు కావలెను

బషీరాబాద్,జూన్ 05,ప్రభాతవార్త: బషీరాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల,కళాశాలలో వివిధ సబ్జెక్టులు బోధించడానికి అర్హులైన అభ్యర్థులు తమ పత్రాలను తీసుకుని నేరుగా బషీరాబాద్ మోడల్ స్కూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అల్తామాష్ జహంగీర్ సోమవారం నాడు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 9వ తేదీన తాండూర్ మండలం జిన్గర్తి మోడల్ స్కూల్‌లో డెమో తరగతులకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్‌లు తీసుకుని రావాలన్నారు.ఎంపిక అయిన వారికి నెలసరి గౌరవ వేతనం 18200 చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

మొయినాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:

గర్భిణీలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని హైస్కూలు ప్రిన్సిపాల్ మొహర ఉన్నిసాబేగం, గ్రామ కార్యదర్శి సంధ్యారాణి అన్నారు. మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగరన అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ కవిత ఆధ్వర్యంలో రెండవ సామూహిక శ్రీమంతాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ తల్లిబిడ్డల సంరక్షణ గురించి వారికి వివరించారు. మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రతి రోజు తీసుకోవాలని అన్నారు. ఉడికించిన గుడ్డు, పాలు తాగాలని, అలాగే తాజా ఆకు కూరలు, కూరగాయలు తీసుకోవాలని వారు అన్నారు. నిండుగర్భిణీలు బరువైన పనులు చేయకూడదని, ప్రతి రోజు ఖచ్చితంగా విశ్రాంతి తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ కవిత, ఆయా రజిని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బయ్యన్నగూడలో రేషన్ షాపు ఏర్పాటు చేయండి

-శంకర్‌పల్లి పిఏసిఎస్ డైరక్టర్ రాజశేఖర్‌రెడ్డి

శంకర్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

శంకరపల్లి మండలం మహాలింగాపురం గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన బయన్నగూడలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని శంకర్‌పల్లి పిఏసిఎస్ డైరక్టర్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బయన్నగూడ గ్రామం మహాలింగాపురం గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉందని అన్నారు. అక్కడ రేషన్ షాపు లేనందున మహాలింగాపురం వచ్చి రేషన్ తీసుకెతున్నారని అన్నారు. బయన్నగూడలో సుమారు 70 వరకు రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. మహిళలు, వృద్దులు అక్కడకు వెళ్లి రేషన్ తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని అన్నారు. బయ్యన్నగూడలో రేషన్ షాపు ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని శంకర్‌పల్లి తహసీల్దార్‌ను ఆయన కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

-ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని మోకిలలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌ను రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ జోక్యం తగ్గించి పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని అన్నారు. పోలీసులు అమలు చేస్తున్న కొన్ని విధానాల వల్ల క్రైం రేటు తగ్గిందని అన్నారు. దేశంలోనేహైదరాబాద్ నగరం సురక్షితంగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోకి జనవాడ, మిర్జాగూడ, సేరిగూడ, కొండకల్, మోకిల, మోకిలా తాండా, కాకర్ల గుట్ట తండా, పిల్లి గుండ్ల, దొంతంపల్లి, మహారాజ్ పేట్, గోపాలపురం పంచాయతీ వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సాధన రష్మీ పెరుమాళ్, అసిస్టెంట్ కమిషనర్ రమణగౌడ్, నార్సింగ్ సిఐ వి.శివకుమార్, ఎస్‌హెచ్‌ఓ నర్సింగ్, సంజయ్‌కుమార్, శంకర్‌పల్లి ఎస్‌ఐ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూయార్క

అంతంపల్లిలో బొడ్రాయి,ధ్వజస్తంభ ప్రతిష్టాపన

చౌడపూర్ జూన్5,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మరికల్ అనుబంధ గ్రామమైన అంతంపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం ముందు ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణ మోహన్ శర్మ,గ్రామ సర్పంచ్ పాండురంగయ్య,సత్త కుమార్,దీవిటి వెంకటేష్,జాంగిర్ జి.శ్రీనివాసులు,కానిస్టేబుల్ గోపాల్,రాజేష్, యాదయ్య,గ్రామస్తులు,భక్తులు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న యువకుల దృశ్యం

చౌడపూర్ జూన్5,ప్రభాతవార్త :

మండల పరిధిలోని చౌడపూర్ అనుబంధ గ్రామం బురెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నచ్చి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.... వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెస్తాయని రాబోయే రోజుల్లో చేరికలు మరిన్ని ఉంటాయని అన్నారు.కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,ఎంపిపి సత్యహరిచంద్ర,బిఆర్ఎస్ నాయకులు శేరి రామ్ రెడ్డి,వైస్ ఎంపిపి రాజశేఖర్ గడ్,మఠం రాజశేఖర్,అశోక్ ,వానరాసి భీమయ్య వీరాపూర్,బురెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి నరసింహులు, యాదయ్య,వెంకటేష్,అంజయ్య,పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన రామ్మోహన్ రెడ్డి

చౌడపూర్ జూన్ 5,ప్రభాతవార్త : మండల పరిధిలోని కొత్తపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సేవ్యా నాయక్ మరణించాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి,కొత్తపల్లి తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజు నాయక్,రవి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా ఎంపి

గొడుగులను పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ధారుర్ జూన్ 5,ప్రభాతవార్త :

చేవెళ్ల ఎంపి డా.రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ధారుర్ మండల కేంద్రంలోని వీధి వ్యాపారులకు మండల నాయకులతో గొడుగులను పంపిణీ చేయించారు.ఈ సందర్భంగా వీధి వ్యాపారులు మాట్లాడుతూ...చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రాజు గుప్తా,అంజయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్ చంద్రమౌళి,మండల రైతు సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య,పార్టీ టౌన్ అధ్యక్షుడు యాత్ర గౌడ్,సుధాకర్ గౌడ్,నగేష్ గౌడ్,చెన్నయ్య,యువ నాయకులు మహేష్,శశాంక్ ,మహేష్, నరసింహులు,యాదగిరి,నాయకులు పార్టీ కార్యకర్తలు,వీధి వ్యాపారులు,తదితరులు పాల్గొన్నారు.

యువతలో రేసింగ్ ప్రతిభను

వెలికి తీయటానికి ఆర్‌పిపిఎల్ కృషి : సిఎండి అఖిల్‌రెడ్డి

-లియోనియాలో జరిగిన కార్టింగ్ సూపర్ సీరిస్ ఫైనల్ పోటీలు

శామీర్‌పేట, జూన్ 5, ప్రభాతవార్త

యువకులలో రేసింగ్ ప్రతిభను వెలికి తీయటానికి ఆర్‌పిపిఎల్ కృషి చేస్తున్నట్లు ఆ సిఎండి అఖిల్‌రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలోని లియోనియాలో గల చికెన్ స్క్యూట్‌లో రేసింగ్ ప్రమోషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌పిపిఎల్) ఆధ్వర్యంలో కార్టింగ్ సూపర్ సిరీస్ ఫైనల్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగ సిఎండి అఖిల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఆరు నగరాల నుంచి ఈ పోటీల్లో యువత పాల్గొంటున్నట్లు తెలిపారు. చెన్నై, బెంగుళూరు, కేరళ, ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్ పట్టణాల్లో రేసర్లు ఈ లీగ్ వివిధ పోటీల్లో పోటీ పడటం జరిగిందన్నారు. ఆదివారం 24మంది రేసర్లకు ఫైనల్ లీగ్ నిర్వహించామన్నారు. దీనిలో ఫోర్ స్ట్రోక్ సూపర్ సిరీస్ ఛాంపియన్‌గా రిచత్ సింఘాల్ విజయం సాధించినట్లు తెలిపారు. హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్‌కు చెందిన అఖిల్‌రవీంద్ర డ్రైవర్స్ ట్రైటిల్ గెలుచుకోగా, గాడ్ స్పీడ్ కొచ్చి జట్టు ఛాంపియన్ షిప్ ట్రోఫీని గెలుచుకున్నట్లు తెలిపారు. ఇండియా తరపున అంతర్జాతీయ స్థాయిలో కార్టింగ్ పోటీలకు తలపడే రేసర్‌కు ఆర్‌పిపిఎల్ స్కాలర్‌షిప్ అందజేస్తుందని నిర్వాహకులు సిఎండి అఖిల్‌రెడ్డి, డైరక్టర్ ఆర్మన్ ఇబ్రహీంలు తెలిపారు.

శామీర్‌పేట సమీపంలోని లియోనియాలో కార్టింగ్ సూపర్ సీరిస్ ఫైనల్ పోటీల నిర్వాహకులు ఆర్‌పిపిఎల్ సిఎండి అఖిల్‌రెడ్డి, డైరక్టర్ ఆర్మన్ ఇబ్రహీంలు విజేతలకు బహుమతులను అందజేసి విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు...

-మూడు నెలలు అయింది ఇంకా మొదలే పెట్టలేదు

-సిద్దాంతి వద్ద మిని పై ఓవర్ కోసం కాంగ్రెస్ ఆందోళన

శంషాబాద్ జూన్5,ప్రభాతవార్త :

హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై సిద్ధాంతి బస్తీ వద్ద రెండు నెలల్లో మినీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,ఎంపి రంజిత్ రెడ్డి హామీ ఇచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు కూడా మొదలు పెట్టలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధ్యపెట్టే రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారి పక్కన నిర్వహించిన ఆందోళనకు పిసిసి కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్,టిపిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ హాజరై ప్రసంగించారు.జాతీయ రహదారి విస్తర్ణంలో భాగంగా సిద్ధాంతి వద్ద పాత శంషాబాద్ గ్రామంలోనికి రాకపోకలు సాగించేందుకు వీలుగా రోడ్డు విస్తరణ చేపట్టాలని రాజకీయాలకు అతీతంగా స్థానికులు ఆందోళన చేయగా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని రెండు నెలల్లో మినీఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని హామి ఇచ్చి ఆందోళన విరమింప చేశారని వారు తెలిపారు.ఆందోళన విరమించి మూడు నెలలు గడుస్తున్న కనీసం ఇప్పటివరకు శంకుస్థాపన చేయలేదు.పనులు మొదలు పెట్టలేదు రోడ్డు నిర్మాణం మాత్రం ప్రజాభిస్తానికి వ్యతిరేకంగా పూర్తి చేశారని ఆరోపించారు.రోడ్డు కాంట్రాక్టర్ మెప్పు పొందడానికి ఎమ్మెల్యే ఎంపి కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆందోనల విరమించిన తర్వాత స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.తాజాగా ఈ ప్రాంతంలో

ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు గాలిలో కలిశాయని అయిన అధికార పార్టీ నాయకుల్లో ఎలాంటి స్పందన లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.మధ్యపెట్టి పబ్బం గడుపుకునే రాజకీయాలు మానుకో వాలని నీతి నిజాయితీతో ప్రజలకు మేలు జరిగే పనులను చేపట్టాలని వారు సూచించారు.వెంటనే మినీ బ్రిడ్జి పనులను చేపట్టాలని లేని పక్షంలో జాతీయ రహదారిని స్తంభింప చేస్తామని జ్ఞానేశ్వరి ముదిరాజ్,సంజయ్ యాదవ్,జల్లపల్లి నరేందర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరిగే నందరాజు గౌడ్,బొబ్బిలి శేఖర్ గుప్త,ప్రవీణ్ యాదవ్,దయానంద్, మహేందర్, ఇలియాస్ శంకర్ శ్రీధర్ యాదవ్ అభిషేక్ యాదవ్,శ్రీకాంత్,చంటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు అన్ని ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్6న పారిశ్రామిక ప్రగతి దినోత్సవం 7న సాగునీటి దినోత్సవం 8న ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.సోమవారం టెలికన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల వేడుకలలో భాగంగా జూన్6న నిర్వహించే జిల్లా స్థాయి పారిశ్రామిక ప్రగతి దినోత్సవంపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంగళవారం ఉదయం 10 గంటలకు అనంతగిరిపల్లి ,బుగ్గ వద్ద గల తేజ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని వెయ్యి మందికిపైగా ప్రజలను తరలించి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా అధికారులందరూ చర్యలు చేపట్టాలన్నారు.ఇందులో ప్రజలు,ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనాలని సూచించారు.ప్రజాప్రతినిధులందరికి ఆహ్వాన పత్రాలు అందజేయాలని సూచించారు.టిఎస్ ఐ పాస్ ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులందరిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలన్నారు .కార్యక్రమానికి వచ్చిన వారందరికీ మంచి భోజనాలు ఏర్పాటు చేయాలని సూచించారు.జూన్7న నిర్వహించే సాగునీటి దినోత్సవంలో అదిక సంఖ్యలో ప్రజలను తరలించాలని అన్నారు.అన్ని నియోజకవర్గాల నుండి వెయ్యి మందికి పైగా ప్రజలను తరలించాలని సూచించారు.ప్రజా ప్రతి నిధులందరికి ఆహ్వాన పత్రాలు అందజేసి ఆహ్వానించాలని అన్నారు.స్థానిక గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.ఈ నెల 8న నిర్వహించు చెరువుల పండుగ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కార్యక్రమాలు నిర్వహించేందుకు చెరువుల వివరాలు వెంటనే అందించాలని సూచించారు.చెరువుల వద్ద కార్యక్రమం నిర్వహించడబడుతుందని మండల,గ్రామ పంచాయ తీ స్థాయిలలో ప్రజాప్రతినిధుల సహకారంతో కమిటీ లు ఏర్పాటు చేసుకొని చెరువుల పండుగకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు .చెరువుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని అలాగే మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమానికి సన్నద్ధం కావాలని అన్నారు. వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయ వంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తహ సీల్దార్లు, ఎంపిడిలు, ఎంఈఓలు,ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

-రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం

-విద్యుత్ విజయోత్సవంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 6, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాధనలో గత పాలకులు ప్రత్యేక రాష్ట్రంలో ఏర్పడితే కారు చికట్లేనని చేసిన హేళనను వారి మాటలను తీప్పి కొట్టి 24గంటల విద్యుత్‌ను అందిస్తు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కొనియాడారు.మండల పరిధిలోని బొంగుళూర్ వద్ద కల్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ విజయోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు..మనిషి మనుగడకు నీరు,ఆహారం,గాలి ఎంత అవసరమో అంతకంటే ఎక్కువగా నేడు విద్యుత్ అవసరమన్నారు.తెలంగాణ ఏర్పడక ముందు నియోజకవర్గంలో 11 సబ్ స్టేషన్లు ఉంటే నేడు 33 సబ్ స్టేషన్లతో అన్ని గ్రామాల్లో విద్యుత్ కాంతులతో మెరుస్తున్నాయన్నారు.దేశంలో 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం ఏదైన ఉందంటే అది తెలంగాణేనని అన్నారు. విద్యుత్ అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు. విద్యుత్ అధికారులు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి కో-అర్డినేటర్ వంగేటి లక్ష్మారెడ్డి,విద్యుత్ డిఈ యాదగిరి,ఎంపిపి కృపేష్, జెడ్పిటిసి జంగమ్మ, విద్యుత్ అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,వివిద శాఖల చైర్మెన్లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ విజయోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తెలంగాణ అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి

కుమ్మర గ్రామంలో పల్లెపల్లెకు రత్నమన్న కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

-రానున్న ఎన్నికల్లో చేవెళ్ల టికెట్ నాకే..

-పల్లె పల్లెకు రత్నంకు విశేష స్పందన

-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం దీమా వ్యక్తం

చేవెళ్ళ, జూన్ 5, ప్రభాతవార్త

సిఎం కెసిఆర్ సమయస్ఫూర్తితోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి చేందిందని, రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలంగాణ ప్రభుత్వం వస్తుందని చేవెళ్ల మాజీఎమ్మెల్యే కెఎస్ రత్నం దీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవరణ దశాబ్ది ఉత్తవాల్లో భాగంగా సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించేందుకు పల్లె పల్లెకు రత్నమన్న కార్యక్రమంలో బాగంగా సొమవారం కేసారం,రావులపల్లి, మల్కాపూర్,కుమ్మర గ్రామాల్లో పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిన పలురిస్తూ ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు పల్లె పల్లెకు రత్నమన్న కార్యక్రమానికి విశేష స్పందన లబిస్తుంది. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. తెలంగాణలో పేదరిక నిర్మూళనకు పాటుపడుతున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మపథం పలుకుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాదించి సిఎంగా కెసిఆర్ మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తారని, చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించేందుకు గ్రామాలల్లో పర్యటనలు చేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల టికెట్‌ను నాకే ఇస్తారని, సిఎం కెసిఆర్ గ్రామాలల్లో తిరుగాలని సూచించారన్నారు. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల అసెంబ్లీ టికెట్‌ను తననే వరిస్తుందన్నారు. తెలంగాణలో సాగునీరు,తాగునీరు అందించిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. సమస్యలను పరిష్కరించడంతో పాటు మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్దిని 9 సంవత్సరాలల్లో తెలంగాణలో సిఎం కెసిఆర్ చేసిన చూపించారన్నారు. గ్రామాల్లో ప్రజలు తెలంగాణ ప్రభుత్వంకు బ్రహ్మరథం పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రావుపల్లి మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య,కుమ్మెర మాజీ సర్పంచ్ పాండు, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా,నాయకులు మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 5, ప్రభాతవార్త ఃి

ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగపర్చుకుని లబ్ధి పొందాలని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమెకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన రూ. 1.50 లక్ష చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని, ఆనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకున్న కున్నవారిని భారం కాకూదని సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా పేదలను సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారని తెలిపారు. ఆర్థిక భారం ఉన్నా ఈ పథకానికి మాత్రం నిధులు మాత్రం ఆపకుండా అందిస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి,వార్డు సభ్యుడు గోపాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రాజిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, విక్రం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్ రూరల్, జూన్ 5 (ప్రభాతవార్త) ఃి

నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో జరిగిన విద్యుత్ విజయోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు పంటలు సాగు చేసుకునేందుకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఏర్పాటుతో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కృష్ణన్, విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాచులూరు దేవాలయంలో మంత్రి సబితారెడ్డి పూజలు

రామలూరు శివరామచంద్ర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు, జూన్ 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాచులూరు గ్రామంలో శివరామ చంద్రస్వామి దేవాలయంలో సోమవారం జరిగిన శివపార్వతుల విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవాలలో రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామాలలో దేవాలయాల నిర్మాణం ద్వారా ప్రజలలో ఆనందం వెల్లి విరుస్తుందని మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దైవ కృపవలన ప్రజలు సుబిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని దేవుని వేడుకున్నట్లు తెలిపారు. ఐకమత్యంగా ఈకార్యక్రమాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జంగారెడ్డి, ఎఎంసి చైర్మన్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, వి రవికాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్, వి ఈశ్వర్‌గౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ భరత్‌ని పరామర్శించిన డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి

చౌడాపూర్ జూన్5,ప్రభాతవార్త : మండల పరిధిలోని బంగ్రం పల్లి గ్రామ ఉప సర్పంచ్ భరత్ అనారోగ్య కారణాలతో కొన్ని రోజులుగా హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ బి.మనోహర్ రెడ్డి సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఎలాంటి అవసరం ఉన్న అండగా నేనుంటానని భరత్‌కు హామీ ఇచ్చారు.బిఎంఆర్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

పొన్నాల్‌లో క్రికెట్ పోటీలు

-విజేతలకు కప్‌ను అందజేసిన నాయకులు

పొన్నాల్‌లో క్రికెట్ పోటీల్లో విజేతలకు కప్‌ను అందజేసిన నాయకుల దృశ్యం

శామీర్‌పేట, జూన్ 5, ప్రభాతవార్త

పొన్నాల్ గ్రామంలో పిపిఎల్ (పొన్నాల్ ప్రీమియం లీగ్) క్రికెట్ టోర్నమెంట్స్ గత ఏడు వారాల నుంచి నిర్వహించి ఫైనల్‌లో రాణించిన విజేతలకు బహుమతులను కప్స్‌ను నాయకులు, నిర్వాహకులు అందజేశారు. శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామంలో క్రికెట్ ఫైనల్ పోటీలను నిర్వహించారు. దీనిలో లెజెండ్ అండ్ లాగెన్ టీమ్‌లు ఫైనల్ పోటీ పడినట్లు నిర్వాహకులు తెలిపారు. దీనిలో లెజెండ్ టీమ్ 25పరుగుల తేడాతో కెప్టెన్ కావలి రవి, వైస్‌కెప్టెన్ ఇ.శ్రీకాంత్ టీమ్ మెంబర్స్ విజయం సాధించారు. ఆర్గనైజర్స్‌గా శేషి, శేఖర్‌లు వ్యవరించారు. ఈ పోటీల్లో విజేతలకు కప్స్‌ను,మెడల్స్‌ను పొన్నాల్ గ్రామ నాయకులు సతీష్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, మధు, శివశంకర్, ప్రభాకర్, చింటూ అందజేశారు. దీనిలో గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొనటం జరిగింది.

క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

-గోల్లగూడ సర్పంచ్ రాంచంద్రయ్య సూచన

గోల్లగూడ గ్రామంలో టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్న జట్టుకు మెమోంటోను అందజేస్తున్న గోల్లగూడ సర్పంచ్ రాంచంద్రయ్య

చేవెళ్ల, జూన్ 5, ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని గోల్లగూడ సర్పంచ్ రాంచంద్రయ్య సూచించారు. సోమవారం గోల్లగూడ గ్రామ శివారులో గోల్లగూ ప్రిమియర్ లాగ్-2023 టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా గోల్లగూడ సర్పంచ్ రాంచంద్రయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా కారులు గెలిచిన, ఓడిపోయిన స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో మొదటి బహుమతి 5,000,రెండవ బహుమతి 2500 రూపాలయల నగదును అందజేస్తామన్నారు.శరీర దారుడ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని క్రీడల్లో గెలుపు,ఓటములు సమానంగా తీసుకున్నప్పుడే క్రీడల్లో రాణిస్తారన్నారు. క్రీడలు మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మోహన్‌గౌడ్, గ్రామ పంచాయతీ సభ్యులు మనోహర్‌గౌడ్, గంగయ్య, మురారి, మహేష్,మల్లేష్, మహేందర్,రాజు, రాజేందర్, సాయిమోహన్,మధు,హన్మత్ శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కంకల్ మండలంగా ప్రకటించాలి : ఐకాసా

పూడూరు, జూన్ 5, ప్రభాతవార్త :

వికారాబాద